క్లుప్తంగా

ఆజాద్ ఆధికార్ సేన అధ్యక్షుడిగా శ్యాంసుందర్



కొత్తగూడెంఅర్బన్: ఆజాద్ ఆధికార్ సేన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కోరి శ్యాం సుందర్ నియమితుల య్యారు. సేన జాతీయ అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నూతన్ ఠాకూర్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

కార్మికులంతా ఏకం కావాలి

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 20న హైద రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి యాకూబ్‌షావలీ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెంలోని ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. మాట్లా డుతూ.. కార్మికుల హక్కుల కోసం ఉద్యమిం చాలని, దేశవ్యాప్తంగా కార్మికవర్గాన్ని సంఘ టితం చేసి బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసు కొని హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ విలీనం ద్వారా కార్మికవర్గ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు.

ఉపాధి క్షేత్రసహాయకులకు అవగాహన



మాట్లాడుతున్న ఆనందం

జూలూరుపాడు: స్థానిక మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధి క్షేత్ర సహాయకులకు మానవ హక్కులు – చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు ఆదూరి ఆనందం మాట్లాడారు. బాల్య వివాహాలు, వినియోగదారుల హక్కు చట్టం, ఆన్‌లైన్ మోసాలు, కార్యాలయాల్లో వేధింపులు వంటి అంశాలను ఆయన వివరించారు. కోర్టు కేసులు, సెక్షన్లపై అవగాహన పెంచుకోవాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ అడ్వైజర్ ఇనసూరి మహేందరనాథ్ అన్నారు. ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి, ఎంపీఓ తులసీరామ్, ఈజీఎస్ ఏపీఓ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'మాదిగలకు తీవ్ర అన్యాయం'



నిరసన తెలుపుతున్న నాయకులు

సుజాతనగర్: వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగు తోందని మాదిగ ఐక్య వేదిక సంఘం నాయకు లు వాపోయారు. వర్గీకరణ చేయకుండా ఉద్యో గాలు భర్తీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లా డుతూ... రెండు నెలల క్రితం వర్గీకరణకు అను కూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వర్గీక రణను ముందుగా తెలంగాణలోనే అమలు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. ఆ హామీ మేరకు వెంటనే వర్గీకరణ అమలు చేసి ఇప్పటి ఉద్యోగాల భర్తీలో మాదిగలకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కత్తి వెంకన్న, అంకిశెట్టి రామకృష్ణ, కేసుపాక వెంకటేశ్వర్లు వెంకట సాయి, ప్రవీణ్, నాగయ్య, పవన్, కత్తి మనోజ్ పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు కబ్జా

- పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు
- అడ్డుకట్ట వేయాలని రైతుల విజ్ఞప్తి



గోపాలకుంట చెరువు ఆక్రమణను చూపిస్తున్న రైతులు

జూలూరుపాడు: మండలంలోని చెరువులు, కుం టలు అన్యాక్రాంతమవుతున్న సంఘటనలు ఒక దాని వెంట మరోటి వెలుగులోకి వస్తున్నాయి. ఇటీ వల జూలూరుపాడు రెవెన్యూ పరిధిలోని విప్ప జాల కుంట చెరువు శిఖాన్ని కొందరు అక్రమార్కు లు కబ్జా చేశారని ఆరోపిస్తూ తహసీల్దార్, కలెక్టర్‌కు మాలమహానాడు నాయకులు వినతిపత్రాలు అంద జేశారు. ఈ నేపథ్యంలోనే పడమటనర్సాపురం గోపాలకుంట చెరువు శిఖం అన్యాక్రాంతం అవు తోందని ఆయకట్టు రైతులు ఆరోపిస్తుండటంతో విషయం వెలుగులోకి వచ్చింది. పడమటనర్సా పురం రెవెన్యూ పరిధి 256 సర్వే నంబర్‌లో 16.20 ఎకరాల విస్తీర్ణంలో గోపాలకుంట చెరువును నిర్మిం చారని, ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో 13.12 ఎక రాల విస్తీర్ణంలో చెరువు శిఖం ఉండగా ప్రస్తుత శిఖం కబ్జాకు గురికావడంతో సుమారు 8 ఎకరాలు ఉండవచ్చని ఆయకట్టు రైతులు, గ్రామస్తులు చెబుతున్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విలువైన భూమిని గడిచిన పదేళ్లలో అన్యా క్రాంతమైందన్నారు. దీంతో ఈ చెరువు కింద ఆయ కట్టుకు సాగునీరు అందడంలేదని రైతులు వాపోతు న్నారు. చెరువు పరిసరాల్లోని రైతులు ఐదు ఎక రాలకు పైగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అయినా రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. చెరువే కాకుండా కట్ట కూడా ఆక్రమణకు గురికావడం విస్మయం కలిగించే అం శం. గత ప్రభుత్వ హయాంలో చెరువు శిఖంలోనే వైకుంఠధామం నిర్మించారు. అక్కడికి వెళ్లే దారి కూడా ఆక్రమణకు గురికావడంతో చనిపోయిన వారిని శ్మశానవాటికకు తీసుకెళ్లడం కష్టంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు తక్షణమే స్పందించి చెరువు శిఖం ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. జూలూరు పాడు కప్పలకుంట చెరువు, విప్పజాలకుంట, కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టు చెరువు, నాగులకుంట, సురారం నల్లకుంట చెరువు, వెంగన్నపాలెం జమ్మి కుంట చెరువు, గుండెపుడి మేడికుంట చెరువు, పాపకొల్లు కూసికుంట చెరువు, దండేల చెరువు, జడలచింత లక్ష్మీదేవికుంట, కొత్తూరు శనగచెరువు లు అన్యాక్రాంతమైనట్లు ఆయా ఆయకట్టు రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణదారుల చెర నుంచి చెరువులు, కుంటలను సంబంధిత అధికారులు విడిపించేలా చర్యలు చేప ట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు..



చెరువు కబ్జా అవుతున్నా రెవున్యూ, ఇరిగేషన్ అధికారు లు పట్టించుకోవడం లేదు. పశువులు, జీవాల మేతకు స్థలం లేకుండా పోయింది. దహన సంస్కారాలకు వెళ్లేందుకు కూడా రోడ్డు లేకుండా ఆక్రమించుకున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి చెరువు సరిహద్దులను గుర్తిం చి జెండాలు పాతి ఆ తరువాత పీకేశారు.

– గోసు రామారావు, రైతు పడమటనర్సాపురం

ఆక్రమణలను అడ్డుకోవాలి...



గోపాలకుంట చెరువు శిఖం ఆక్రమణలను ఆపాలి. కట్ట కూడా కబ్జాకు గురైంది. చెరువు కట్ట ప్రమాదకరంగా మారడం తో రైతులు, కూలీలు రాకపోక లకు ఇబ్బందిగా ఉంది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు జాయింట్ సర్వే చేపట్టి ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలి. చెరువు హద్దులను గుర్తించి ఆక్రమణలను నియంత్రించాలి.

– బాదావత్ రాంకోటి, రైతు, పడమటనర్సాపురం

చర్యలు తీసుకుంటాం..



ప్రభుత్వ భూములను ఆక్ర మించిన వారిపై చర్యలు తీసు కుంటాం. చెరువులు, కుంటలు ఆక్రమించ డం రెవెన్యూ చట్ట ప్రకారం నేరం. ఎవరైనా అటు వంటి వాటికి పాల్పడితే చర్యలు తీసుకుంటాం. అంతేకాకుండా ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వ కాలు చేపట్టినా స్థానికులు సమాచారం ఇవ్వాలి. వెంటనే తగు చర్యలు తీసుకుంటాం.

– కె.స్వాతిబిందు, తహసీల్దార్, జూలూరుపాడు

'ఉపాధి'తో ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఇల్లెందురూరల్: మహిళా శక్తి పేరుతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్వయం ఉపాధి యూనిట్లను మ హిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కో రం కనకయ్య సూచించారు. మండలంలోని సెర్ప్ కార్యాలయంలో బుధవారం ఉపాధి యూనిట్లను పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. ఏ కుటుంబమైనా ఆర్థికంగా బలోపేతం కావాలంటే మహిళల భాగ స్వామ్యం కీలకమని గుర్తుచేశారు. కుటుంబ ఆదాయానికి తోడ్పాటునందించేలా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లను ప్రభుత్వం అందిస్తోం దని చెప్పారు. ఆయా యూనిట్లను తాత్కాలిక ప్రయోజనాలకు కాకుండా దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగ మణి, మున్సిపల్ చైర్మన్ డీవీ పాల్గొన్నారు.

గీత కార్మికులు కిట్లు వాడితే సురక్షితం..

ఇల్లెందు: గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారు కాటమయ్య కిట్టు ఉపయోగిస్తే ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కన కయ్య అన్నారు. బుధవారం ఇల్లెందు మార్కెట్ యార్డులో గీత కార్మికులకు సురక్షితమైన కిట్లును అందజేశారు. మాట్లాడుతూ.. గడిచిన వారం క్రితం గీత కార్మికులు వృత్తి శిక్షణ పొందారని, వారందరికి ఈ కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వాలు



మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

సుజాతనగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమ స్యలను విస్మరించాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య విమర్శించారు. సింగభూపాలెం గ్రామశాఖ మహాసభను బుధవారం ఆ గ్రామంలో నిర్వహించారు. మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మ రిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సరికాదన్నారు. మండలంలో జరిగిన వామపక్ష పోరాటాల చైతన్యానికి సింగభూపాలెం గ్రామం ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామంలో తాగు, సాగునీరు, చేతి పంపుల ఏర్పాటు, లింక్ రోడ్ల తదితర వసతులను కల్పిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అన్నవరపు కనకయ్య, వీర్ల రమేష్, లిక్కి బాల రాజు, కాత్రాల తిరుపతిరావు, సీహెచ్ వెంకటే శ్వర్లు, కాళంగి హరికృష్ణ, బి.వీరభద్రం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్ ఆశయాలు సాధించాలి

కొత్తగూడెంఅర్బన్: బహుజన ఉద్యమ సిద్ధాంతకర్త, రాజకీయ వ్యూహకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవ స్థాపకుడు మాన్యులు కాన్షీరామ్ 18వ వర్ధంతిని స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ పాల్గొని కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాట్లా డుతూ.. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెనుమా ర్పులు సాధించిన బహుజన యోధుడు కాన్షీరామ్ అన్నారు. బహుజన మహనీయులైన జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహుజీ మహారాజ్, శ్రీ నారాయ ణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, బాబా సాహెబ్ అంబేద్కర్‌ల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యాధికార సిద్ధాంతాన్ని రూపొందించి 14 ఏప్రిల్ 1984లో బహుజన్ సమాజ్ పార్టీ స్థాపించారని తెలిపారు. కాంపాటి నరేష్, వీరు నాయక్, పీక మల్లికార్జునరావు, కొత్త గూడెం, నాగుల రవికుమార్, అజ్మీరా వెంకన్న, సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి విందులను వ్యతిరేకిస్తున్నాం..

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ ఈనెల 10, 11వ తేదీలలో సింగరేణి వ్యాప్తంగా నిర్వ హించే దసరా భోజనాలను తమ యూనియన్ వ్యతిరేకిస్తుందని సీఐటీయూ బ్రాంచి కార్యద ర్శి విజయగిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న నాయకులకు విందు భోజనం ఏర్పాటు చేయా లని అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేయటమే కాకుండా ఈ భోజనాలకు రూ.కోటి ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. వీటిని వ్యతిరే కించాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి తొత్తుగా మారాయని ఆరో పించారు. రాజకీయ జోక్యం కారణంగా కార్మి కుల కష్టార్జితం రూకోటి వృథా అవుతుందని తెలిపారు. సింగరేణికి రావాల్సిన రూ.33 వేల కోట్లు వసూలు చేయాల్సిన నాయకులు నోరు మెదపక పోవటం శోచనీయమన్నారు. సింగ రేణి డబ్బులు సింగరేణికి ఇప్పించిన తరువాత నాయకులు, మంత్రులు రావచ్చన్నారు.

ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రభుత్వాన్ని గవ ర్నర్ బర్తరఫ్ చేయాలని కోరుతూ ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పాల్వంచ నుంచి పాదయాత్ర చేస్తూ కలెక్టరేట్‌కు చేరు కుని ధర్నా నిర్వహించారు. మొదట పాల్వంచ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ.. ఆగస్టు 1వ తేదీన ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అదేరోజు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం దానిని అమ లు చేస్తుందని హామీ ఇచ్చి రెండు నెలలుగా మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ కొత్త గా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు ఇవ్వడా నికి ముందుకొచ్చింది కానీ వర్గీకరణ విషయం లో నోరుమెదక పోవడాన్ని నిరసిస్తూ నిరసన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కలెక్ట ర్‌కు వినతిపత్రం అందజేశారు. డి.రామయ్య, నల్లగట్ల వెంకన్న, కొత్తపల్లి సోమయ్య, వం గూరి రామ్మూర్తి, వంగపురి శ్రీను, సీహెచ్ గురునాథం, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష



అధికారులతో చర్చిస్తున్న జీఎం జాన్‌ఆనంద్

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఈ నెల 10, 11న మల్టీ డిపార్టుమెంటల్ విభాగాల అధిపతు లతో ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని జీఎం జాన్‌ఆనంద్ బుధవారం తెలిపారు. ఏరియాలోని ఉద్యోగులంతా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాద కత, వాడుకలో ఉన్న మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం, కంపెనీ భవిష్యత్, ప్రణాళికలు, కార్మికు లకు సంస్థ అందించే సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి కార్యాచరణ రూపొందించటం, నూతన గనులు, థర్మల్, సోలార్ విద్యుత్, పంప్ స్టోరేజ్ పవర్ ప్లాం ట్, ఇతర వ్యాపార విస్తరణ అంశాలపై ఉద్యోగు లకు యూనియన్ నాయకులకు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఏరియాలోని జేకే ఓసీ, జీఎం కార్యాలయం సిబ్బం ది, వివిధ విభాగాల వారికి 10వ తేదీన ఆఫీసర్స్ క్లబ్‌లో, 11న కేటీసీలో ఈ కార్యక్రమాలు ఉం టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం బి.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్య క్షుడు శివప్రసాద్, ఏజీఎం గిరిధర్‌రావు, ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణమోహన్, మేనేజర్ సౌరభ్ సుమన్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం(సివి ల్) రవికుమార్, అధికారులు సుధాకర్, ధనుం జయరెడ్డి, దిలీప్‌కుమార్, క్రిష్టఫర్, నాగరాజు, మధుబాబు, మహేష్, అంజిరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీ నిర్వాసితులకు న్యాయం చేయండి..



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని 5 ఇంక్‌లైన్, మాయాబజార్ ప్రాం తాలను రీ సర్వే చేసి న్యాయం చేయాలని బాధితు లు ఆర్డీఓ మధును కోరారు. బుధవారం కొత్తగూ డెంలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... వీకే–7 ఓసీ విస్తరణలో భాగంగా 5 ఇంక్ లైన్, మాయాబజార్ గ్రామస్తులు ఇళ్లు కోల్పోవడం జరిగిందన్నారు. 70 – 80 సంవత్సరాల నుంచి తాము ఇక్కడే నివసిస్తూ ఇంటిపన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డులు పొం ది ఉన్నామని ఇళ్లకు పట్టాలు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఓసీ విస్తరణలో తమ ఇంటిస్థ లాలు వేరేవారికి ఇచ్చి అన్యాయం చేశారని వాపో యారు. దీనిలో ప్రజాప్రతినిధుల, అధికారుల పాత్ర ఉందని, అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి సర్వే చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలి



మాట్లాడుతున్న సారంగపాణి

ఇల్లెందు: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు గాని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లెందులోని ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇవ్వా లని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బీమాను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించకుండా ప్రభుత్వమే అమలు చేయాలని కోరారు. కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, నర్సింహారావు, కొప్పుల నర్సింహారావు, భాస్కర్, వానపాకుల లాలయ్య, చంద్యా, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

చెత్తబండ్లను అడ్డుకున్న స్థానికులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి పాతకొత్తగూడెంలో చెత్త డంప్ వాహనాలను బుధవారం స్థానికులు అడ్డుకున్నారు. మాట్లా డుతూ... చెత్తను దూరప్రాంతంలో డంప్ చేసు కోవాలని డిమాండ్ చేశారు. చెత్తను పాతకొత్తగూ డెంలో చెత్తను డంప్ చేయడం వలన సమీప ప్రాం తంలో నివాసిస్తున్న వారంతా అనారోగ్యానికి గుర వుతున్నారని, డంప్ చేయడం వెంటనే నిలిపివేయా లని కోరారు. దీంతో సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సంఘటన స్థలానికి వచ్చి బాధితులతో మాట్లాడారు. చెత్త డం ప్ చేస్తున్న ప్రాంతం, నివాస గృహాలకు చాలా దూరంగా ఉందని, దాని వలన ఎటువంటి ఇబ్బం దులు ఉండవని, నివాసగృహాలకు ఇంకా చాలాదూ రంలో డంప్ చేసే విధంగా చూస్తామని చెప్పడంతో ఆందోళనను విరమించుకున్నారు.

వైభవంగా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మహిళలు పూలతో వెన్నముద్ద బతుకమ్మను పేర్చి, వాటిపై గౌరమ్మను ఉంచి పూజలు చేశారు. కూడళ్లకు చేర్చి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ.. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. పలుచోట్ల మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: సెర్ప్ కార్యాలయంలో బతుకమ్మలతో ఎమ్మెల్యే కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ



సింగరేణి(కొత్తగూడెం): సూపర్‌బజార్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పాల్వంచరూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శ్రీసరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు..

శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవం గా జరుగుతున్నాయి. బుధవారం ఏడో రోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మండ పాల్లో చిన్నారులకు సామూహిక అక్ష రాభ్యాసం నిర్వహించారు. పలుచోట్ల భక్తు లకు అన్నదానం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంరూరల్: అమ్మవారిని దర్శించుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



పాల్వంచ: పూజలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



టేకులపల్లి: వీరబ్రహ్మేంద్ర స్వామి వీధిలో..



సుజాతనగర్: పూజలో పాల్గొన్న చిన్నారులు



జూలూరుపాడు: వెంగన్నపాలెం టీచర్స్ కాలనీలో

'సద్దుల' సంబురానికి సిద్ధం..

కొత్తగూడెంటౌన్: సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకునేందుకు మహిళలు సిద్ధమయ్యారు. ఈనెల 2వ తేదీన ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ సం బురాలు 10వ తేదీ సద్దుల బతుకమ్మతో ముగియ నున్నాయి. దీంతో బతుకమ్మలను నిమజ్జనం చేసేం దుకు బతుకమ్మ ఘాట్ల వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. లక్ష్మీదేవిపల్లి ముర్రేడువాగు, రామవ రంలోని గోధుమవాగుల వద్ద ఘాట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ లో దాదాపు 5.94 లక్షల ఖర్చులతో సద్దుల బతు కమ్మ సంబురాలను జరిపించేందుకు అధికారులు నిర్వాహణ పనులు పూర్తి చేశారు.



ఇల్లెందు: ఘాట్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ డీవీ, డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారాయణ

ఇల్లెందు: తెలంగాణలో మహిళలు బతుకమ్మను ఘనంగా కొలుస్తారు. తొమ్మిది రోజులు రోజుకో తీరు బతుకమ్మను పేర్చి పూజిస్తారు. తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగుస్తుంది. గురువారం సద్దుల బతుకమ్మ పం డుగ కోసం మున్సిపల్ పాలకవర్గం ఘనంగా ఏర్పాట్లు చేసింది. మహిళలు తమ వార్డులలో బతు కమ్మ ఆడి చెరువు కట్ట పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వస్తారు. అక్కడ మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేకం గా తయారు చేసిన స్టేజీ వద్ద పూజలు చేసి బతుక మ్మలను ఘాట్‌లో నిమజ్జనం చేస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు, స్టేజీ నిర్మాణం, బం దోబస్తును ఏర్పాటు చేశారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం..



సద్దుల బతుకమ్మ సం బురాలను అడపడుచులు ఘనంగా జరుపుకునేందుకు రామవరం గోధుమవాగు వద్ద ఘాట్‌ను సిద్ధం చేశాం. బతు కమ్మ నిమజ్జనానికి తరలి వచ్చే మహిళలకు ఎలాం టి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటు న్నాం. అందరూ బతుకమ్మలను ఆడేందుకు వేదిక లను సైతం ఏర్పాటు చేశాం. – శేషాంజన్‌స్వామి, మున్సిపల్ కమిషనర్, కొత్తగూడెం